# Eenadu Journalism School

ఈ సూచనలను క్షుణ్ణంగా చదివిన తరువాతనే దరఖాస్తును పూర్తి చెయ్యండి.

- ★ దరఖాస్తులోని ఖాళీలన్నింటినీ ఆంగ్ల భాషలో 'CAPITAL LETTERS' తో నింపాలి.
- ★ పదానికి పదానికి మధ్య ఖాళీ వదలాలి.
- ★ మీ విద్యార్హతల ధృవీకరణ పత్రాల నకళ్లను మేం కోరినప్పుడు మాత్రమే సమర్పించాలి.

1. మొదటి వరుసలో ఇంటి పేరును మాత్రమే రాయాలి. రెండో వరుసలో 'NAME' కి ఎదురుగా పేరును రాయాలి. పేరులో ఒకటి కన్నా ఎక్కువ పదాలుంటే ఒక్కో పదానికీ మధ్య ఖాళీని వదలండి. ఒకవేళ పేరు మరీ పొడుగ్గా ఉంటే మొదటి భాగాలను పొడి అక్షరాల్లో రాయండి. ఉదాహరణకు మీ పేరు వీరవెంకట సత్యసాయి మోహన కృష్ణ వరప్రసాద్ అయితే V V S S M K VARA PRASAD అని రాయవచ్చు.
2. ఈ వరుసలో మీ తండ్రి లేదా భర్త లేదా సంరక్షకుని పేరు రాయండి.
3. 'POSTAL ADDRESS' ఎదురుగా మీ పూర్తి చిరునామా రాయండి. ఇక్కడ మళ్లీ మీ పేరు రాయనవసరం లేదు. పిన్‌కోడ్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌లను వాటికి ఎదురుగా ఉన్న ఖాళీల్లో నింపాలి.
4. ఈనాడు జర్నలిజం స్కూలు మూడు కోర్సుల్ని అందిస్తోంది.
   1. పీజీ డిప్లొమా ఇన్ మల్టీమీడియా జర్నలిజం
   2. పీజీ డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం
   3. పీజీ డిప్లొమా ఇన్ మొబైల్ జర్నలిజం

   మీరు ఏ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేస్తున్నారో ఇక్కడ ఎంపిక చేసుకోవాలి.

5. మీరు ఈనాడు గ్రూపులో న్యూస్ కంట్రిబ్యూటర్‌గా పనిచేస్తుంటే News Contributorను, ఉద్యోగి అయితే Employeeను, ఇప్పటివరకూ ఎలాంటి అనుబంధం లేకుంటే Not Applicableను ఎన్నుకోండి.
6. మీ పుట్టిన తేదీ, నెల, సంవత్సరం వివరాలు తెలియజేయాలి.
7. పురుషులైతే Maleను, స్త్రీ అయితే Femaleను ఎంచుకోవాలి.
8. మీరు వివాహితులైతే Marriedను, అవివాహితులైతే Unmarriedను గుర్తించండి.

9a. మీ విద్యార్హత డిగ్రీ/పీజీ/ఎంఫిల్ లేదా పీహెచ్‌డీ.. ఇక్కడ గుర్తించాలి.

9b. డిగ్రీలో మీరు సాధించిన మార్కుల శాతాన్ని రాయాలి.

9c. జర్నలిజంలో మీకున్న విద్యార్హతను ఇక్కడ గుర్తించండి. జర్నలిజంలో మీకు ఎలాంటి విద్యార్హత లేకపోతే Not Applicableను ఎంచుకోండి.

9d. మీకు తెలుగు టైపింగ్ తెలిసి ఉంటే 'Yes' ను, తెలియకపోతే 'No' ను గుర్తించండి.

9e. మీరు డిగ్రీ తెలుగు మాధ్యమంలో చదివి ఉంటే 'Telugu'ను, ఇంగ్లిషు మాధ్యమంలో చదివి ఉంటే 'English'ను ఎంచుకోవాలి.

10. ఈనాడు జర్నలిజం స్కూలులో ప్రవేశం కోసం మీరింతకు ముందు ఎన్నిసార్లు ప్రయత్నం చేశారో తెలియజేసే అంకెను ఈ గడిలో వేయాలి.
11. మీ కుటుంబ వార్షికాదాయం ఏ కేటగిరీలో ఉందో పేర్కొనండి.
12. మీకు అనుకూలంగా ఉండే 3 పరీక్ష కేంద్రాల ప్రాధాన్యక్రమాన్ని ఎంచుకోవాలి. ఉదాహరణకు అనంతపురంలో పరీక్ష రాయడం మీకు అత్యంత అనువుగా ఉంటుందనుకుంటే Choice 1కు ఎదురుగా Anantapuramను ఎంచుకోవాలి. కర్నూలు, కడపల్లో రాయడానికి మీరు రెండో, మూడో ప్రాధాన్యం ఇస్తే Choice 2, Choice 3 లకు ఎదురుగా Kurnool, Kadapaలను ఎంచుకోవాలి.
13. దరఖాస్తు రుసుము రూ. 200/–లను ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలి. వేరే రూపంలో స్వీకరించబడవు.

★ దరఖాస్తు సమర్పిస్తున్న వారు తమ పాస్‌పోర్ట్ సైజు డిజిటల్ ఫొటోను **'JPEG'** ఫార్మాట్‌లో దరఖాస్తుకు అటాచ్ చేయాలి. ఫొటో సైజు **50kb**కి మించకూడదు.

★ I agree to pay the Exam Fee Rs. 200 బాక్స్‌లో ✓ చేయండి. అన్ని వివరాలు నింపిన తరువాత ఓసారి సరిచూసుకుని **Apply'** చేయండి. దరఖాస్తు ముద్రిత ప్రతి నకలుని అభ్యర్థులు తమ వద్ద కూడా ఉంచుకోవాలి.

★ ★ ★